RNI NO.TELTEL/2023/87655


# దీక్ష ప్రభ

తెలుగు దినపత్రిక

07-02-2026
శనివారం, హైదరాబాద్


సంపుటి: 03 I సంచిక: 312
పేజీలు: 04 I వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.deekshaprabhadaily.com



2

## మీతో మీరు పోటీపడాలి



# కల్వకుంట్ల కిషన్‌రావుగా కిషన్‌రెడ్డి రూపాంతరం

కేసీఆర్‌ను కాపాడటమే ప్రధాన అజెండా



బీజేపీ, బీఆర్ఎస్ మధ్య 'ఫెవీకాల్' బంధం!

ధర్మపురి అర్వింద్‌ను రెండుసార్లు గెలిపించినా జిల్లాకు సాధించిందేమిటి?

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికికూపంగా మారింది

నిధులు తీసుకురావడంలో బీజేపీ విఫలమైంది

బీజేపీకి ఓటు వేస్తే మూసీలో వేసినట్లే!

నిజామాబాద్ సభలో రేవంత్ రెడ్డి నిప్పులు

"

**మున్సిపల్ ఎన్నికల నగారా మోగుతున్న వేళ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.'ప్రజా పాలన – ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా డిచ్‌పల్లి మండలం బర్దిపూర్‌లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీజేపీపై ఘాటు విమర్శలు చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీరును విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందంతో ముందుకెళ్తున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు.**

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:**

మున్సిపల్ ఎన్నికల నగారా మోగుతున్న వేళ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.'ప్రజా పాలన - ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా డిచ్‌పల్లి మండలం బర్ది పూర్‌లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీజేపీపై ఘాటు విమర్శలు చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీరును విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందంతో ముందుకెళ్తున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "బీజేపీకి ఓటు వేసినా, బీఆర్ఎస్‌కు ఓటు వేసినా అది మూసీలో వేసినట్లే. ఆ రెండు పార్టీల మధ్య ఉన్నది ఫెవీకాల్ బంధం" అని ఆయన విమర్శించారు. కేసీఆర్‌ను కాపాడటమే కిషన్ రెడ్డి ప్రధాన అజెండా అని, అందుకే ఆయన

మిగతా2లో...

# 3 నెలల్లో పార్టీ ప్రకటన ఉండొచ్చు

## ఈ నెల 12న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ

### మంచి ముహూర్తం కోసం చూస్తున్నాం

సోషల్ మీడియాలో రకరకాల పేర్లు ప్రచారం..అవన్నీ ఫేక్

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:**

బీసీల నోటికాడి ముద్దను గుంజుకున్న బుట్టంగారి మాధవరెడ్డికి బీఆర్ఎస్ టికెట్ ఎలా ఇచ్చిందో ప్రజలకు ఆ పార్టీ సమాధానం చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం జాగృతి భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ పిటిషన్ వేసిన వ్యక్తి మాధవరెడ్డి అని.. ఆయనకు టికెట్ ఇవ్వటంతో బీసీ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని బీఆర్ఎస్ రాజముద్రతో చెప్పినట్లైందని పేర్కొన్నారు. బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి సహా బీసీ సంఘాలన్నీ పోరాటం

మిగతా2లో...





# కెనడాలో హింసాత్మక ఘటనలు

## ఏడేళ్లలో 17 మంది భారత విద్యార్థులు మృతి

- ఒవైసీ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన మంత్రి కీర్తివర్ధన్ సింగ్

2

# గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్

- కామారెడ్డికి చెందిన మావోయిస్టు ప్రభాకర్ మృతి
- ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ఒక పోలీసు అధికారి



**చర్ల:** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్ (జరిగింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భమ్రాగఢ్ తాలూకా ఫడేవా అటవీ ప్రాంతంలో

మిగతా2లో...

# ప్రభుత్వ వైఫల్యాలను.. కప్పిపుచ్చుకోవడానికి తిట్ల దండకం



తెలంగాణ గడ్డపై ప్రస్తుతం ఒక వికృతమైన రాజకీయ క్రీడ నడుస్తున్నది

కేసీఆర్ ఎప్పుడూ బిరుదుల కోసం, సన్మానాల కోసం పాకులాడలేదు

ప్రజల శ్రేయస్సు, సంక్షేమమే ఆయనకు నిజమైన సత్కారం: కేటీఆర్

**హైదరాబాద్, దీక్షప్రభ:**

కేవలం ప్రభుత్వ వైఫల్యాలను.. హామీల అమలును కపిపుచ్చుకోవడానికి కీలకమైన మున్సిపల్ ఎన్నికల వేళ సీఎం రేవంత్‌రెడ్డి తిట్ల దండకం అందుకున్నారని, ఆయన తిట్ల ట్రాప్‌లో పడొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సమాజానికి, కార్యకర్తలకు 'ఎక్స్'లో పిలుపునిచ్చారు. తెలంగాణ గడ్డపై ప్రస్తుతం ఒక వికృతమైన రాజకీయ క్రీడ నడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని, ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి అని కొనియాడారు. కేసీఆర్ ఎప్పుడూ బిరుదుల కోసం, సన్మానాల కోసం పాకులాడలేదని..

మిగతా2లో...



# ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం

- సుప్రీంకోర్టులో విచారణ 3 వారాలకు వాయిదా
- స్పీకర్ ఆదేశాలు పాటించని పక్షంలో అప్పుడే ధిక్కరణ చర్యలపై ఆలోచిస్తాం

**ఢిల్లీ:** తెలంగాణకు చెందిన ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత విచారణ తర్వాత జరిగిన పరిణామాలను

మిగతా2లో...



2

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జయకేతనం ఖాయం

- పట్టణాల రూపురేఖలు మారుస్తాం
- ఫైనాన్స్ కమిషన్ నిధుల ఖర్చులో పూర్తి పారదర్శకత
- తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు
- "వికసిత తెలంగాణ.. బీజేపీ సంకల్ప పత్రం" విడుదల

# చైనా మాంజాతో మరణిస్తే అది హత్యే

- సీఎం యోగి సంచలన ఆదేశం
- లక్నో బైకర్ మృతిపై సీరియస్..
- మాంజా సప్లై చైన్‌ను విచ్ఛిన్నం చేయాలని ఆదేశాలు



2

# నెయ్యి కల్తీ చేసి క్షమించరాని తప్పిదం చేశారు

- తిరుమల లడ్డూ కల్తీ కారకులు తప్పు అంగీకరించి క్షమాపణలు చెప్పాలి
- తప్పు జరగలేదనే విధంగా మాట్లాడటం శోచనీయం
- ఎల్వీ సుబ్రహ్మణ్యం



2

# బీజేపీ, బీఆర్ఎస్‌వి సీక్రెట్ దోస్తీలు

- అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌కే ఓటేయండి!
- వికారాబాద్‌ను అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతాం
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయం
- వికారాబాద్ జిల్లాలో మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారం



**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** మున్సిపల్ ఎన్నికల వేళ వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం హోరెత్తుతోంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శుక్రవారం తాండూర్, వికారాబాద్ పట్టణాల్లో సుడిగాలి పర్యటన చేశారు.

మిగతా2లో...

# మీతో మీరు పోటీపడాలి

- పరీక్షలను పండుగలా చేసుకోవాలి
- ప్రతి ఒక్కరి ఆలోచనా విధానంలో తేడా ఉంటుంది
- విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రధాని నివాసంలో పరీక్షాపే చర్చా



**ఢిల్లీ, దీక్షప్రభ:** పరీక్షాపే చర్చా కార్యక్రమంలో భాగంగా కొంతమంది విద్యార్థులు భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. శుక్రవారం ప్రధాని అధికారిక నివాసంలో.. దేశంలోని దేవ్‌మోగ్రా, కోయంబత్తూర్, రాయ్‌పూర్, గువాహటి, ఢిల్లీ నుంచి ఎంపికైన ఎగ్జామ్ వారియర్స్.. మోదీతో ముచ్చటించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రధాని సమాధానం ఇచ్చారు. 'ప్రతి ఒక్కరి ఆలోచనా విధానంలో తేడా ఉంటుంది. పరీక్షలను పండుగలా చేసుకోవాలి. మీతో మీరు పోటీపడాలి' అని అన్నారు. సుమారు 4.50 కోట్ల మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని మోదీ 15 నిమిషాలు ప్రసంగించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. 'పరీక్షలను సానుకూలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడం గురించి విద్యార్థులతో అద్భుతమైన చర్చ జరిగింది. ఈ స్పెషల్ ఎపిసోడ్‌ను అందరూ తప్పకుండా చూడాలి' అని రాసుకొచ్చారు.

# ప్రభుత్వ వైఫల్యాలను.. కప్పిపుచ్చుకోవడానికి తిట్ల దండకం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల శ్రేయస్సు, సంక్షేమమే ఆయనకు నిజమైన సత్కారమని స్పష్టం చేశారు. అధికార గర్వంతో రేవంత్ రెడ్డి కేసీఆర్ వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద జరుగుతున్న దాడి కాదని, తెలంగాణ ఉద్యమ చరిత్ర మీద జరుగుతున్న దాడి అని పేర్కొన్నారు. రేవంత్ పన్నుతున్న తిట్ల ట్రాప్‌లో పార్టీ శ్రేణులు ఎవరూ పడకూడదని సూచించారు. వార్డుల్లోని మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీదనే చర్చ పెట్టాలని.. రేవంత్ తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల కన్నీటిని తుడిచే దిశగా పోరాటం సాగాలని, అబద్ధపు ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు.

# కల్వకుంట్ల కిషన్‌రావుగా కిషన్‌రెడ్డి రూపాంతరం



(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు 'కల్వకుంట్ల కిషన్ రావు'గా మారిపోయారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డిని కేసీఆర్ దత్తపుత్రుడిగా అభివర్ణిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా మారారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

**స్మార్ట్ సిటీ ఏది? నిధులు ఏవి?**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను రెండుసార్లు గెలిపించినా జిల్లాకు సాధించిందేమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోదీ మూడుసార్లు ప్రధాని అయినా నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీగా మార్చలేకపోయారని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికికూపంగా మారిందని, కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో బీజేపీ విఫలమైందని ధ్వజమెత్తారు. తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వని బీజేపీకి, ఇక్కడి ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేస్తుందని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. మన వార్డుల్లో మన కార్పొరేటర్లు ఉంటేనే నిధుల ప్రవాహం సాధ్యమవుతుందని, అభివృద్ధికి బాటలు పడతాయని ప్రజలకు వివరించారు. "నేను అందరివాడిని.. నాకు కులం, మతం లేదు.. నా లక్ష్యం కేవలం అభివృద్ధి మాత్రమే" అని చెబుతూ, నిజామాబాద్ ఓటర్లు ఈ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని కోరారు.

# గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)

గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. గురువారం ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా, శుక్రవారం మరో నలుగురి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ముఖ్య నేత ప్రభాకర్ ఉన్నట్టు గుర్తించారు. అతడి స్వస్థలం తెలంగాణలోని కామారెడ్డి. మావోయిస్టు ప్రభాకర్‌పై రూ.50లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



# 3 నెలల్లో పార్టీ ప్రకటన ఉండొచ్చు



(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నాయని.. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 42 శాతం రిజర్వేషన్ల బిల్లు వచ్చేలా చేశామని చెప్పారు. కానీ.. మాధవరెడ్డి సహా మరొక వ్యక్తి దీనిపై పిటిషన్ వేశారని తెలిపారు. అంటే ఈ కేసును బీఆర్ఎస్ వేయించిందా? బీసీల రిజర్వేషన్లకు బీఆర్ఎస్ వ్యతిరేకమా? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మాధవరెడ్డి అనే వ్యక్తి హరీశ్‌రావుకు దగ్గర అని.. హరీశ్ ఆయనను తప్పుదోవ పట్టించి కేసు వేయించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ బీసీల విషయంలో చిత్తశుద్ధితో లేదన్నారు. పార్టీ పరంగానూ వాళ్లు ఏనాడూ మీటింగులు పెట్టలేదని.. బీసీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ పేరుతో మాత్రమే పెట్టారని తెలిపారు. జనగణనన విషయంలోనూ ముందు కన్ఫ్యూజ్ చేశారని.. తర్వాత మళ్లీ జనగణన చేయాలంటూ డిమాండ్ చేశారని అన్నారు. అందుకే బీసీలంతా బీఆర్ఎస్ పార్టీ వైఖరిని గమనించాలని కోరారు. ఇక కాంగ్రెస్ పరిస్థితి అయితే నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్లు ఉన్నదని.. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీని నిజామాబాద్ ఎన్నికలకు ఇన్‌చార్జిగా పంపించారని కవిత అన్నారు. పార్టీ పరంగా లెటర్ ఇచ్చి మరి ఆయనను కాంగ్రెస్ ఇన్‌చార్జిగా వేసిందని.. నిజానికి బీఆర్ఎస్ తరపున గెలిచిన ఆయనకు ప్రతిపక్షాలకు ఇచ్చే పీఏసీ చైర్మన్ పదవి కూడా ఉన్నదని చెప్పారు. స్పీకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రకటించిన ప్రకాశ్‌గౌడ్, తెల్లం వెంకట్రావును సైతం కాంగ్రెస్ ఇన్‌చార్జులుగా నియమించిందన్నారు. అంటే ప్రజల తీర్పును కాంగ్రెస్ పార్టీ హేళన చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలు ఎవరినీ నమ్మాలో, ఎవరినీ నమ్మొద్దో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అందుకే తమ లాంటి సంస్థలు ప్రజల తరపున మాట్లాడుతున్నామన్నారు. రాహుల్‌గాంధీ పట్టుకునే రాజ్యాంగం మీద కాంగ్రెస్ పార్టీకి నమ్మకం ఉంటే అరికెపూడి గాంధీని ఇన్‌చార్జిగా తీసివేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్ ఇప్పుడైనా ఆయన మీద అనర్హత వేటు వేయాలన్నారు. ఇక బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ పెడతామని కాంగ్రెస్ చెప్పిందని.. గత రెండు బడ్జెట్లు కలిపి ఏడువేల కోట్లు కేటాయించలేదని అన్నారు. ఇప్పుడైనా బీసీ సబ్ ప్లాన్‌పై కసరత్తు చేయాలని అన్నారు. బీఆర్ఎస్ ఉద్యమకారులను మోసం చేసిందన్న కారణంతో వారంతా కాంగ్రెస్‌కు ఓటు వేశారని.. కానీ కాంగ్రెస్ సైతం వారికి న్యాయం చేయడం లేదని ఆరోపించారు. ఉద్యమకారులకు ఇస్తామన్న భూమి కోసం తాము కరీంనగర్‌లో భూపోరాటం చేశామన్నారు.

**12న ఆత్మగౌరవ సభ..**

ఈ నెల 12న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ పెడుతున్నామని.. ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరిగే ఈ సభకు పెద్ద ఎత్తున ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ వాదులు హాజరుకావాలని కవిత కోరారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయని.. కానీ పార్టీలు ఎలా వ్యవహరిస్తున్నాయన్నది ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలను ఎలా మోసం చేశాయో చూశామని.. బీజేపీ గురించి మాట్లాడుకోవటం వృథా అని తెలిపారు. ప్రజలకు మంచి చేద్దామన్న ఉద్దేశంతో తాము సింహం గుర్తుపై పోటీ చేస్తున్నామని.. తమలాగే ప్రశ్నించే సీపీఎం, న్యూడెమోక్రసీ సహా స్వతంత్ర అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే.. ఉద్యమంలో మనందరికీ ఒక పేజీ ఉంటే కేసీఆర్‌కు పుస్తకమే ఉంటుందని.. ఆయన చరిత్రను ఎవరూ చెరిపేయలేరని అన్నారు. రేవంత్‌కు సైతం చరిత్ర ఉంటుందని.. కానీ అది మంచి చరిత్రనా కాదా అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో మర్యాదపూర్వకమైన రాజకీయాలు ఉండాలని తాను కోరుకుంటున్నానని.. విమర్శలు చేసేప్పుడు ఒక లైన్ ఉంటుందని.. కానీ సీఎం అన్ని లైన్లు దాటి విమర్శలు చేశారని పేర్కొన్నారు. ఒక జాతిని విమర్శించటం ఎవరూ హర్షించరన్నారు. అలాగే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్‌రావు అనే చిన్న చేపను పట్టుకొని పెద్ద చేపలను వదిలేసే ప్రయత్నం జరుగుతున్నట్లు అనిపిస్తున్నదని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును టీవీ సీరియల్ మాదిరిగా సాగదీస్తున్నారని.. ఎప్పుడు తుది దశకు తెస్తారో చెప్పాలన్నారు.

**మూడు నెలల్లో మా పార్టీ..**

తొందరలోనే తమ పార్టీ అనౌన్స్‌మెంట్ ఉంటుందని.. మూడు నెలల్లో పార్టీ ప్రకటన ఉండొచ్చని కవిత చెప్పారు. మీడియా సమావేశం అనంతరం ఆమె చిట్ చాట్ నిర్వహించారు. మంచి ముహూర్తం కోసం చూస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో రకరకాల పేర్లు ప్రచారం జరుగుతున్నాయని.. అవన్నీ ఫేక్ అని తెలిపారు. తాము ప్రధానంగా ఏజెండా మీద ఫోకస్ పెట్టామని అన్నారు. తాను అడుగున్న ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. మౌనం అంగీకారం అనుకోవాలా అని ప్రశ్నించారు. అలాగే.. రేవంత్ వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలే తనను లీడర్ చేయాలి కానీ బీఆర్ఎస్ పార్టీ కాదు కదా అని అన్నారు. పార్టీ మొదలుపెట్టినప్పుడు ఏదైనా టఫ్‌గానే ఉంటుందని.. కానీ భవిష్యత్తులో అన్నింటినీ సాధిస్తామని చెప్పారు. అలాగే.. సిరిసిల్లలో పోటీ చేస్తామని 16 నుంచి 17 మంది బీఆర్ఎస్ వాళ్ళు తమను సంప్రదించారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తున్నట్లు అర్థం అవుతున్నదని.. అందుకే కీలక నేతలు రాష్ట్రవ్యాప్తంగా తిరగడం లేదని ఆరోపించారు. కేవలం సింహం గుర్తు మీద పోటీ చేస్తున్న వారి ఇలాకాలో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో మూడు పార్టీలు సైతం మోసం చేశాయన్నారు. మరోవైపు.. రాష్ట్రంలో ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని, ఆడ బిడ్డలు చదువుకు దూరం అవుతే ఆ పాపం రేవంత్‌దేనని అన్నారు. రేవంత్‌ను చూసి కేటీఆర్ సైతం రెచ్చిపోయి లైన్ దాటుతున్నారని అన్నారు. కాంగ్రెస్‌ను బీఆర్ఎస్ ఎదుర్కొలేకపోతున్నదని.. అందుకే మున్సిపల్ ఎన్నికలలో కమ్యూనిస్ట్, బీజేపీతో కలిసి పోటీ చేస్తున్నదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం చేసుకున్న డీల్‌ను రైతుల దృష్టికి తీసుకెళ్తామని.. అమెరికా నుంచి పెద్ద ఎత్తున దిగుబడులు వస్తేనే ఇక్కడి రైతులకు నష్టం జరిగే ప్రమాదం ఉన్నదని.. దాని మీద స్టడీ చేసి పెద్ద ఎత్తున ఫైట్ చేస్తామని స్పష్టం చేశారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌వి సీక్రెట్ దోస్తీలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పట్టణ వాసులతో మమేకమవుతూ.. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**అభివృద్ధికి వందల కోట్ల నిధులు**

వికారాబాద్ పట్టణ అభివృద్ధిపై మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రాంతానికి ఉన్న భౌగోళిక అందాలను, ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని వికారాబాద్‌ను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఇందుకోసం వందల కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లాలో 'మొబిలిటీ వ్యాలీ పార్క్' వంటి ప్రాజెక్టులతో పారిశ్రామిక వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు.

**దోస్తీపై విమర్శనాస్త్రాలు**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తీరుపై మంత్రి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రాష్ట్రంలో ఆ రెండు పార్టీలది లోపాయికారి ఒప్పందం. బయట విమర్శించుకున్నా, లోపల మాత్రం వారు సీక్రెట్ దోస్తులే" అని ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వారు ఆడుతున్న నాటకాలను ఓటర్లు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు.

**ఆరు గ్యారెంటీలే మా శ్రీరామరక్ష!**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. మెజారిటీ మున్సిపల్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంటామని, తమ ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలే' తమను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూనే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని, పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టుకు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వివరించారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు.



**స్పష్టమైన ఆధారాలున్నా..**

బీఆర్ఎస్ తరపున న్యాయవాది మోహిత్‌రావు తన వాదనలు వినిపించారు. మిగిలిన రెండు కేసుల్లోనూ స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. వారిని విచారించడానికి ఏమీ లేదని తెలిపారు. ఒకరు బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేశారని, మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కుమార్తె కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారని వాదించారు. బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్‌కు ప్రచారం చేశారని వివరించారు. ఇప్పుడేమో అందరూ తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు చెబుతున్నారని పేర్కొన్నారు.

**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో..**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయని.. ఈ పిటిషన్లపై విచారణకు మార్చి మధ్య వరకు సమయం ఇవ్వాలని అభిషేక్ సింఘ్వీ కోరారు. దీనికి బీఆర్ఎస్ తరఫు న్యాయవాది మోహిత్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. తొలుత నాలుగు వారాల్లో విచారణను పూర్తి చేస్తామని చెప్పి ఇప్పుడు మళ్లీ సాకులు చెబుతున్నారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం మూడు వారాల సమయం మాత్రమే ఇస్తూ విచారణను వాయిదా వేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ పాటిస్తారని ఆశిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. మూడు వారాల తర్వాత మళ్లీ విచారణ చేపడతామని పేర్కొంది. స్పీకర్ పాటించని పక్షంలో అప్పుడే ధిక్కరణ చర్యలపై ఆలోచిస్తామని వెల్లడించింది.

# నెయ్యి కల్తీ చేసి క్షమించరాని తప్పిదం చేశారు

**అమరావతి:** శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి క్షమించరాని తప్పిదం చేశారని తితిదే మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ కారకులు తప్పు అంగీకరించి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ''గతంలో శ్రీవారి సన్నిధిలో పనిచేసే కొందరు అక్రమాలకు ఒడిగట్టారు. శ్రీవారి నివేదనలో చెడు పదార్థాలు కలిపి సమర్పించారు. తప్పు జరగలేదనే విధంగా మాట్లాడటం శోచనీయం. టీటీడీ నెయ్యి సేకరించి, పరీక్షలకు వివిధ ప్రాంతాలకు పంపిస్తుంది.నెయ్యి కల్తీ.. జంతు కొవ్వు కలిసినట్టు కూటమి ప్రభుత్వం వచ్చాకే తేలింది. నెయ్యి కల్తీ చేసి క్షమించరాని తప్పిదం చేశారు. ఈ ఘటనపై డీఐజీ



స్థాయి అధికారితో విచారణ కమిటీ, సిట్ ఏర్పాటు చేశారు. నిందితులు సుప్రీంకోర్టుకు వెళ్లి ఏ తప్పూ చేయలేదన్నారు. సుప్రీంకోర్టుకు సిట్ ఇచ్చిన నివేదికను అందరూ పరిశీలించాలి. భవిష్యత్తులో తప్పిదాలు జరగకుండా తితిదే ఛైర్మన్, పాలకమండలి చూడాలి. కలుషిత ఆలోచనలతో కొందరు ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించారు. స్వామి వారి డబ్బు రూపాయి పడితే.. పది రూపాయలు వెనక్కి వెళ్తాయి. తిరుమల నుంచి ధనం సేకరించి దుర్మార్గంగా రూ.కోట్లు కొల్లగొట్టారు. దుర్మార్గంగా సంపాదించిన వారు ప్రాయశ్చిత్తం అనుభవించాల్సిందే.ఈ ఘటనను వెనకేసుకొస్తూ సమాజంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీవారిపై నమ్మకం లేదు.. డబ్బుపైనే నమ్మకం ఉందని బయటపెట్టాలి. మీరు చేసిన దుర్మార్గాలకు చింతన ప్రకటించాలి. ప్రాయశ్చిత్తంగా అంగప్రదక్షిణ చేస్తారో.. శిక్ష అనుభవిస్తారో మీకే వదిలేస్తున్నాం'' అని ఎల్వీ సుబ్రహ్మణ్యం ఓ ప్రకటనలో తెలిపారు.

# చైనా మాంజాతో మరణిస్తే అది 'హత్యే'

**నేషనల్ బ్యూరో, దీక్షప్రభ:** నిషేధిత 'చైనా మాంజా' విక్రయాలు, వాడకంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపారు. చైనా మాంజా కారణంగా ఎవరైనా మరణిస్తే, బాధ్యులపై సెక్షన్ 302 అంటే హత్య కేసు కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. ప్రజా భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, ఈ ప్రమాదకరమైన దారాన్ని రాష్ట్రం నుండి పూర్తిగా తుడిచిపెట్టాలని స్పష్టం చేశారు.

**లక్నోలో విషాదం.. యోగి ఆగ్రహం..**

ఈనెల 4న లక్నోలోని హైదర్‌గంజ్ ఫ్లైఓవర్‌పై బైక్‌పై వెళ్తున్న మహమ్మద్ షోయబ్ (33) అనే మెడికల్ రిప్రజెంటేటివ్ మెడకు చైనా మాంజా చుట్టుకుంది. ఆ దారం గొంతులో లోతుగా దిగబడటంతో తీవ్ర రక్తస్రావమై ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం, "నిషేధం ఉన్నప్పటికీ ఈ మాంజా ఇంకా మార్కెట్లో ఎలా లభ్యమవుతోంది?" అని అధికారులను నిలదీశారు.

**కీలక ఆదేశాలు జారీ..**

మాంజా తయారీదారులు, హోల్‌సేలర్లు, రిటైలర్ల నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేయాలని సీఎం యోగి ఆదిత్యానాథ్ ఆదేశించారు. కేవలం అమ్మకాలే కాకుండా, గోడౌన్లలో నిల్వ ఉంచిన వారిపై, రవాణా చేసే వారిపై కూడా మెరుపు దాడులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఏ జిల్లాలోనైనా చైనా మాంజా విక్రయాలు జరిగితే స్థానిక పోలీస్ అధికారులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో చైనా మాంజా వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.


# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జయకేతనం ఖాయం

**హైదరాబాద్, దీక్షప్రభ:** మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖా శర్మతో కలిసి "వికసిత తెలంగాణ.. బీజేపీ సంకల్ప పత్రం" పేరుతో ఎన్నికల మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ.. పట్టణ రూపురేఖలను మారుస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న పన్నుల విషయంలో ప్రజలకు భారీ ఊరట కల్పిస్తామని ప్రకటించారు. పట్టణాలను ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతామని, యువత కోసం ప్రత్యేకంగా వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పైసా పొల్లుపోకుండా పారదర్శకంగా ఖర్చు చేస్తామని రామచందర్ రావు వెల్లడించారు. మున్సిపాలిటీల్లో అవినీతికి తావులేకుండా చేస్తామని, ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు, చెరువుల కబ్జాలపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రామచందర్ రావు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. బీజేపీ ఎదుగుదలను చూసి ఆ రెండు పార్టీలు వణికిపోతున్నాయని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే కేంద్రం తెలంగాణకు ఏం ఇచ్చిందని అడుగుతున్నారని, దానికి సమాధానంగా తాము జిల్లాల వారీగా లెక్కలు చెబుతామని, రేవంత్ రెడ్డి కూడా తన పాలనలో జిల్లాలకు ఏం చేశారో చెప్పగలరా అని సవాల్ విసిరారు.

**పోలీసుల తీరుపై ఆగ్రహం..**

రామగుండం, మంచిర్యాల ప్రాంతాల్లో బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు దిగుతున్నాయని, దీనికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని రామచందర్ రావు ఆరోపించారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించడం మానుకోవాలని, దాడులు కొనసాగితే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వమేనన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని ఆయన గుర్తు చేశారు.

# కెనడాలో హింసాత్మక ఘటనలు..



**ఢిల్లీ, దీక్షప్రభ:** విదేశాల్లో చోటుచేసుకున్న హింసాత్మక దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయ విద్యార్థులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక విషయం వెల్లడించింది. గడిచిన ఏడేళ్లలో (20182025 మధ్య కాలంలో) కెనడాలో అత్యధికంగా 17 మంది భారతీయ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. అమెరికాలో తొమ్మిది, ఆస్ట్రేలియాలో ముగ్గురు, కిర్గిజిస్థాన్‌లో ఇద్దరు, బ్రిటన్, చైనా, డెన్మార్క్, జర్మనీ, గ్రెనడాలలో ఒకరు చొప్పున ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.విదేశాల్లో భారతీయ విద్యార్థులపై హింసాత్మక ఘటనలు పెరుగుతున్న విషయంపై ప్రభుత్వానికి అవగాహన ఉందా? వీటిపై సకాలంలో దర్యాప్తు జరుగుతోందా? అని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడిగిన ప్రశ్నకు విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ ఈ మేరకు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. విదేశాల్లోని భారతీయ విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, వారిపై జరిగే దాడులు.. హింసాత్మక ఘటనలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని చెప్పారు.

# చెరువు వేలం డబ్బులు మాయం?



**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** చెరువు వేలం డబ్బులు మాయమైన ఘటన మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం 202223, 2024 25 సంవత్సరాలకు గాను హరాజ్ ప్రకారంగా కొమ్ములవంచ గ్రామానికి చెందిన రెండు చెరువులకు వేలం నిర్వహించారు. వేలంలో గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రూ.2 లక్షల 71 వేలు దక్కించుకోగా అట్టి డబ్బులను గ్రామ సర్పంచ్, కార్యదర్శి ఎస్టీవోలో జమ చేయకపోవడంతో ఎంపీడీవో నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేయడంతో గ్రామానికి చెందిన కొందరు యువకులు అధికారులను ప్రశ్నించారు. ఇటీవల నూతన పాలకవర్గం ఎన్నిక కావడంతో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలక మండ సభ్యులు చెరువుల వేలం డబ్బులపై ఫిర్యాదు చేశారు. వేలం దక్కించుకొని రెండు సంవత్సరాలు గడుస్తున్న అట్టి డబ్బులు ఎక్కడికి పోయాయని, విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో శుక్రవారం ఎంపీడీవో పెనుగొండ రాధిక ను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వేలం దక్కించుకున్న సభ్యులు కార్యాలయానికి వెళ్లగా అసలు విషయం బయటపడింది. ప్రతి సంవత్సరం దఫాలుగా ఆ రాజు వేలం ప్రకారంగా డబ్బులు చెల్లించినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో విషయంపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో డోనికని రామన్న గౌడ్, సోమన్న, దేవేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారా యూరియా కొనుగోలు సులభతరం

**డీఏవో విజయ్ చందర్**



**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరమని మరిపెడ డీఏవో విజయ్ చందర్ తెలిపారు. శనివారం మండలంలోని పలు ఫెర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ తో కలిసి ఎరువుల దుకాణాన్ని, యూరియా బుకింగ్ యాప్ పై తనిఖీ చేసి మాట్లాడారు.యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదని,ప్రతీ రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ప్రతీరైతుకు యూరియా అందాలనే జిల్లాలో యూరియా యాప్ సిద్ధం చేశామని తెలిపారు. మనం అనుసరించిన విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వం మరింత మెరుగ్గా యూరియా బుకింగ్ యాప్ ప్రవేశపెట్టిందన్నారు. రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్‌నకు స్వయంగా లేదా ఇతరులతో బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటీపీ చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని,ఈ యాప్ ఉపయోగించడం వల్ల రైతులు నేరుగా వచ్చి యూరియా తీసుకువెళ్లవచ్చన్నారు. రైతులు యాప్ ఉపయోగించుకొని యూరియా కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు మౌనిక కళ్యాణి ,కోరమండల్ మేనేజర్ అశోక్, కార్తీక్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ



**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడాపోటీల్లో నర్సింహులపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు హెచ్ఎం రామ్మోహన్ రావు,పిడి శంకర్ నాయక్ తెలిపారు. శుక్రవారం క్రీడాకారులను అభినందించి మాట్లాడారు.జిల్లా స్థాయి పోటీల్లో అండర్ 17 వాలీబాల్ క్రీడల్లో ప్రథమ స్థానం సాధించి,బహుమతులు అందుకున్నారని పేర్కొన్నారు. బాలికల విభాగంలో సుజాత,వైష్ణవి,కళ్యాణి, లాస్య,ఆయేషా మరియు బాలుర్ల లాంగ్ జంప్,గోల్డ్ మెడల్,కబడ్డీ పోటీల్లో వరుణ్ సందేష్,బాలికల లాంగ్ జంప్ లో బి.బిందు,బ్రాంజ్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు.

# ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులు

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** పటాన్ చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు పురాతన దేవాలయాల జీర్ణోదారణ పనులకు సంపూర్ణ సహకారం అందిస్తూ..ప్రతి ఒక్కరిలో దైవభక్తి పెంపొందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో గల శ్రీ మహాదేవ గణపతి పంచయతన రాజరాజేశ్వరి దేవి,నవగ్రహ సమేత శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం పదవ వార్షికోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు పుర ప్రముఖులు జైపాల్, సపాన దేవ్,నర్రా బిక్షపతి,వెంకటేష్,ప్రతాప్ గౌడ్, మల్లేష్ యాదవ్,శంకర్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# రేవంత్ రెడ్డి పాలనలో అన్నీ బంద్

## ప్రశ్నిస్తే బూతులే సమాధానం.. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** రేవంత్ రెడ్డి పాలనలో అన్నీ బంద్ అయ్యాయని, ప్రశ్నిస్తే బూతులే సమాధానం వస్తుందంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో శుక్రవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మహిళలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానిక ప్రజలు కాంగ్రెస్ పాలనలో తాము పడుతున్న ఇబ్బందులను హరీష్ రావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ..ఈ రాష్ట్రంలో పదేండ్ల కేసీఆర్ పాలన చూశారు.ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలన చూస్తున్నారని తెలిపారు. ఈ మధ్య కొంతమంది పంచాయతీ సెక్రటరీలు,ఉద్యోగులు నా దగ్గరకు వచ్చి వాళ్ళ బాధలు చెప్పుకున్నారనీ అన్నారు.వాళ్లతో నేను ఒక్కటే మాట అన్నా..మీకు ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్, పర్మినెంట్ చేసింది కేసీఆర్, జీతాలు పెంచింది కేసీఆర్ కానీ ఆయన్ను ఓడగొట్టి కాంగ్రెస్ ను గెలిపించింది మీరే కదా అన్నాను. రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని ఇప్పుడు వాళ్ళు బాధపడుతున్నారనీ తెలిపారు. కేసీఆర్ ఉన్నప్పుడే



బాగుండేదని అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు గ్రహిస్తున్నారనీ చెప్పారు.రూ.200 ఉన్న పెన్షన్ రూ.2000 చేసింది కేసీఆర్, రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి మోసం చేశాడని విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో అవ్వ, తాతకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.52,000 బాకీ పడింది.అత్తా, కోడలు ఇద్దరికీ రూ.2500 ఇస్తానని చెప్పి ఇద్దరికీ మొండిచేయి చూపించారని అన్నారు. ఉన్న కేసీఆర్ కిట్ బంద్ పెట్టాడు, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని ఆశపెట్టి కేసీఆర్ ఇచ్చే లక్ష రూపాయల చెక్కును కూడా నెలల తరబడి ఆపుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ రాకముందు ఇస్నాపూర్‌లో పవర్ హాలిడేస్ ఉండేవనీ, కేసీఆర్ వచ్చాక 24 గంటల కరెంట్ ఇవ్వడంతో ఇక్కడ పరిశ్రమల్లో ఓటీలు దొరికి నాలుగు రూపాయలు సంపాదించుకున్నారనీ గుర్తు చేశారు. ఇప్పుడు మళ్ళీ కరెంట్ కోతలు మొదలయ్యాయి. ఫ్రీ బస్సు అని చెప్పి ఆటో వాళ్ళ పొట్ట కొట్టారు, మగోళ్లకు డబల్ టికెట్ రేట్లు పెట్టి బాదుతున్నారనీ అన్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన మహనీయుడు. అలాంటి పెద్దమనిషిని పట్టుకుని రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడనీ అన్నారు. అసెంబ్లీలో పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అని అడిగితే, నీ లాగుల తొండలు తీస్తా అంటాడు,మహిళలకు 2500 అడిగితే పేగులు తీసి మెడలో వేసుకుంటా అంటాడు. తులం బంగారం ఏది అని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడు. ఇదేనా ఒక ముఖ్యమంత్రి మాట్లాడే భాష అని విమర్శించారు. బతుకమ్మ చీరలు బంద్, క్రిస్టియన్, ముస్లింలకు ఇచ్చే కానుకలు బంద్, రైతుబంధు బంద్, దళిత బంధు బంద్, గొర్రెల పంపిణీ బంద్ ఇలా కేసీఆర్ ఇచ్చినవన్నీ బంద్ పెట్టిన బంద్ల బాబు రేవంత్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి. మీకు అందుబాటులో ఉండే వాళ్లకు, మీ భవిష్యత్తును బాగా చూసుకునే వాళ్లకు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. మనకు అన్నం పెట్టిన కేసీఆర్ ని గుర్తు చేసుకోవాలి,ఇస్నాపూర్ అభివృద్ధి కొనసాగాలన్నా,పేదల సంక్షేమ పథకాలు మళ్ళీ రావాలన్నా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. మనల్ని మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పండి అని హరీష్ రావు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో శాసన మండలి మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి,గూడెం మధుసూదన్ రెడ్డి,గడీల శ్రీకాంత్ గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,గూడెం విక్రమ్ రెడ్డి,సీనియర్ నాయకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# గీతం స్కాలర్ రాంబాబుకు పీహెచ్ డీ



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి రాంబాబు గుగులోతును డాక్టరేట్ వరించింది. 'సంభావ్య క్యాన్సర్ నిరోధక, సూక్ష్మజీవుల నిరోధక కారకాలుగా అజాహెటెరోసైకిల్ కలిగిన ఫార్మకోఫోర్ల రూపకల్పన,సంశ్లేషణ'పై ఆయన అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ అధ్యయనం ట్యూబులిన్ పై కోల్చిసిన్‌బైండింగ్ సైట్‌ను నిరోధించే నూతన మైక్రోట్యూబ్యూల్ టార్గెటింగ్ ఏజెంట్ల రూపకల్పన, సంశ్లేషణపై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఇది ఇప్పటికే ఉన్న క్యాన్సర్ వ్యతిరేక చికిత్సలతో సంబంధం ఉన్న ఔషధ నిరోధకత,విషాన్ని అధిగమించడానికి ఒక ఆశాజనక వ్యూహంగా పేర్కొన్నారు.ఈ అధ్యయనంలో సహజ ఫార్మకోఫోర్లచే ప్రేరణ పొందిన వినూత్నమైన పైరోలిడినిల్ బైంజైలమైన్ ఉత్పన్నాల అభివృద్ధి,జీవసంబంధమైన మూల్యాంకనం ఉంటుందని, ఇవి క్యాన్సర్ వ్యతిరేక సామర్థ్యాన్ని, ఔషధ పనితీరును పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం కొత్త సీస అణువుల ఆవిష్కరణకు ఈ పరిశోధన గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నట్టు తెలిపారు.డాక్టర్ రాంబాబు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం,హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు పేర్కొన్నారు.



# లేబర్ కోడ్స్ ను తిప్పికొడుదాం సమ్మెను జయప్రదం చేద్దాం

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ అమలు జరపడానికి సిద్ధపడింది వాటిని రద్దు చేసేందుకై ఈనెల 12వ తారీకున దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ శ్రీనివాసులు సిఐటియు మండల కార్యదర్శి ఆకుల రాము పిలుపునిచ్చారు. జూపాడు బంగ్లా మండలం ఎంపీడీవో కి శుక్రవారం రోజు పారిశుద్ధ కార్మికులతో కలిసి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు బిజెపి ప్రభుత్వం కార్మికులపై రైతులపై కక్ష సాధించే చట్టాలు తీసుకురావడం జరుగుతుందని అందుకు నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకు రావడం జరిగిందని వారు విమర్శించారు.బ్రిటిష్ పాలనలో కార్మిక కర్షకులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు బిజెపి ప్రభుత్వము కాలరాస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 29కార్మిక చట్టాలను ప్రతిష్టవంతముగా అమలు చేయాలని కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించి వలసలు నివారించాలని జాబ్ కార్డు ఉన్న కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించి రోజు వేతనం పెరిగిన ధరలకు అనుకూలంగా ఏడు వందలు ఇవ్వాలని రైతులకు గిట్టుబాటు ధర పార్లమెంటులో చట్టం చేయాలని ఈ అంశాలు సాధించుకోవడానికి 12వ తారీకు జరిగే సమ్మెలో రైతులు కార్మికులు శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు రంగమ్మ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# రూ.లక్ష విరాళం అందజేసిన కాల్వగడ్డ రాజ్ కుమార్



**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వగడ్డ రాజ్ కుమార్ తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఉత్సవాలకు తనవంతుగా రూ.లక్ష విరాళంగా అందజేశారు. కుర్మ సంఘం అధ్యక్షులు షిందం రాజు, డిస్కో మల్లేష్, సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు,ఆర్.కే ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాల్వగడ్డ రాజ్‌కుమార్ ని ఆత్మీయంగా కలిసి శ్రీ బ్రహ్మరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు .ఈ పవిత్ర కార్యక్రమానికి తప్పక హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కల్వగడ్డ రాజ్ కుమార్ ను డిస్కో మల్లేష్ ప్రత్యేకంగా కోరారు.ఈ సందర్భంగా వారికి రాజ్ కుమార్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. కొల్లూరులోని ప్రజలందరూ కలిసిమెలిసి ఉంటూ స్వామివారి ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన సూచించారు.

# కల్లూరులో డ్వాక్రా భవన నిర్మాణానికి శంకుస్థాపన

## శంకుస్థాపన చేసిన సర్పంచ్ రామిరెడ్డి

**పోతంగల్,దీక్ష ప్రభ:** పోతంగల్ మండలం కల్లూరు గ్రామంలో డ్వాక్రా సంఘాల నూతన భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ రామిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు.భవన నిర్మాణ స్థలంలో శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి, పునాది రాయి వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రామిరెడ్డి మాట్లాడుతూ..గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో డ్వాక్రా భవనాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. మహిళా సంఘాలు తమ సమావేశాలను నిర్వహించుకోవడానికి, ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను ఒకే చోట జరుపుకోవడానికి ఈ భవనం ఎంతో దోహదపడనుందని అన్నారు. భావన నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామి రెడ్డి,ఉప సర్పంచ్ దశరథ్ వార్డ్ నెంబర్స్ పీరుగొండ,కానిగేని సాయిలు,పంచాయతీ సెక్రటరీ ప్రతాప్ గ్రామ పెద్దలు,డ్వాక్రా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# క్షతగాత్రునికి ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ దేవిక శ్రీధర్



**పోతంగల్,దీక్ష ప్రభ:** పోతంగల్ మండలం దోమలేడిగి గ్రామానికి చెందిన మైబూబ్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురవ్వగా ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కోదూరి దేవిక శ్రీధర్ క్షతగాత్రునికి ఆసుపత్రి ఖర్చు కొరకు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు.రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి కుటుంబం కడుపేదరికానికి చెందిందని వారిని ఆదుకునేందుకు గ్రామ సర్పంచ్ గా తమ వంతు సహకారం అందించామని వారు పేర్కొన్నారు.మైబూబ్ కు చికిత్స అందించేంతవరకు వారి కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కృష్ణ,సలీం, నర్సింలు,హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- పోతంగల్ బస్టాండ్ లో మరుగుదొడ్లు ప్రారంభించిన సర్పంచ్ కల్లూరి సంధ్యా హనుమాండ్లు
- కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికులు, గ్రామస్తులు



**పోతంగల్,దీక్ష ప్రభ:** మండల కేంద్రంలోని బస్టాండ్ లో ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు కృషి చేశారు. బస్టాండ్ లో ఉన్న టాయిలెట్లు సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా తయారవ్వగా బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులు ప్రధానంగా మహిళ ప్రయాణికులకు మల,మూత్ర విసర్జనకు తీవ్ర ఇబ్బందులు కలిగేవి. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఇటీవల సర్పంచ్ గా గెలిచిన అనంతరం గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్యా హనుమాన్లు పంచాయతీ నిధులతో టాయిలెట్లను బాగు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చారు. ప్రయాణికుల అవస్థలు తీర్చినందుకు ప్రయాణికులు,స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కల్లూరి సంధ్య హనుమండ్లుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సంతోష్ పటేల్,అనిల్,సాయి కుమార్, శేఖర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.


# మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన ఐలేష్



**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** రామచంద్రాపురం డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఐలేష్ స్థానిక నాయకులతో కలిసి మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం నగరంలోని హరీష్ రావు నివాసంలో ఐలేష్ కు గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఐలేష్ ధీమా వ్యక్తం చేశారు.


# క్షతగాత్రునికి ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ దేవిక శ్రీధర్

**పోతంగల్,దీక్ష ప్రభ:** పోతంగల్ మండలం దోమలేడిగి గ్రామానికి చెందిన మైబూబ్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురవ్వగా ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కోదూరి దేవిక శ్రీధర్ క్షతగాత్రునికి ఆసుపత్రి ఖర్చు కొరకు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు.రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి కుటుంబం కడుపేదరికానికి చెందిందని వారిని ఆదుకునేందుకు గ్రామ సర్పంచ్ గా తమ వంతు సహకారం అందించామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కృష్ణ,సలీం, హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన సీనియర్ నాయకులు

- పటాన్ చెరు కాంగ్రెస్ కి భారీ షాక్
- పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలు క్లీన్ స్వీప్

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానంద్,యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి,దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.



# నూతనంగా మమతా జనరల్ స్టోర్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి**

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు పట్టణంలోని పాత బస్టాండ్ సమీపము నందు మమత కిరాణం అండ్ జనరల్ స్టోర్ నందికొట్కూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అనుచరుడు మార్కెట్ రాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగపు అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి,చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి మమత కిరాణం జనరల్ స్టోర్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతేనే స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. మార్కెట్ రాజు మరింత వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ జబ్బర్, జిల్లా కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి,రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు మాధురి,స్వామి రెడ్డి కోకిల రమణారెడ్డి లోకేశ్వర్ రెడ్డి నరసింహ యాదవ్, పగిడాల మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, నాగశేనారెడ్డి, కౌన్సిలర్లు నాయబ్ అల్లూరి కృష్ణ అబ్దుల్ రౌఫ్,రమేష్ బొలెద్దుల ఏసన్న, రవికుమార్ లడ్డు,సమీముల్లా భాష అబ్దుల్లా రైతు సంఘం నాయకులు బాబు రెండో వార్డ్ ఇంచార్జ్ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తుంది గ్రీవెన్స్ డే (ప్రజా సమస్యల పరిష్కార వేదిక)లో ఎమ్మెల్యే ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి, పెండింగ్ సమస్యలను సంబంధిత అధికారులు ప్రజల అర్జీలను పారదర్శకంగా నాణ్యతతో పరిష్కారం చూపాలి అప్పుడే ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మండల ప్రజల సమస్యల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అన్ని శాఖల అధికారులు గ్రామస్థాయిలో సమస్యలు ఎప్పటికప్పుడు గుర్తించి ప్రజల వినతలు స్వీకరించి పారదర్శకంగా పరిష్కరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజలే దేవుళ్ళు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ శివరామి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,రవీంద్రబాబు,శేషి రెడ్డి, సర్వోత్తం రెడ్డి,మనోహర్ రెడ్డి,వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి,గోకారి,నరసింహ గౌడ్, శబ్బు,మహేష్,వెంకటయ్య,రవికాంత్ రెడ్డి,లక్ష్మీనారాయణ,సర్వోత్తం రెడ్డి,ఉబయ్ దుల్లా గ్రామ మరియు మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ శిక్షణ తరగతులు

**హాజరైన నందికొట్కూరు బూత్ అబ్జర్వర్.జి.నాగముని**





**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.ఈ బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ శిక్షణ తరగతులకు నందికొట్కూరు బూత్ అబ్జర్వర్ జి.నాగముని హాజరవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బూత్ అబ్జర్వార్లకు శిక్షణ తరగతులు ప్రారంభించారు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయిలో వార్డు స్థాయిలో బలోపేతం చేయాలని ఉద్దేశంతో పార్టీ నిర్వహించిందని ఈ శిక్షణ తరగతులు బూత్ అబ్జర్వర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ శిక్షణ తరగతులు ద్వారా మేము ఎంతో నేర్చుకున్నాము అన్నారు.మేము కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ధ్రుడా నిశ్చయంతో పనిచేస్తామని అన్నారు.బూతు బూతు తిరిగి అక్కడున్న సమస్యలను తెలుసుకొని పార్టీ దృష్టికి తీసుకొని పోయి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు.ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయుటకు మాకు ఎంతో సంతోషంగా ఉందని ,పార్టీ మా సేవ గుర్తించి మాకు ఇచ్చిన బాధ్యతను పార్టీ గెలుపు కోసం మేము ఎల్లప్పుడూ కష్టపడి పని చేస్తామని అన్నారు.బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ కార్యక్రమంలో పార్వతమ్మ, పెరుగు పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసరావు,రమణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆ నవ్వుకు అర్థం అదేనా?



గత కొంతకాలం నుంచి ధనుశ్ మృణాల్ ఠాకూర్ డేటింగ్‌లో ఉన్నారన్న రూమర్స్ సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండ్ అయ్యాయి. కానీ అవి నిజం కాదని ఇటీవల మృణాల్ స్పందించారు. ఇక ఆ విషయాన్ని మర్చిపోవచ్చు అనుకునే లోపే తాజాగా ఓ వీడియో వైరల్‌గా మారింది. అందులో మృణాల్ రియక్షన్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మృణాల్ ఠాకూర్ తాజాగా తన అప్‌కమింగ్ మూవీ 'దో దీవానే షహర్ మే' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో సిద్ధాంత్‌తో కలిసి ఓ మీడియా సమావేశంలో పాల్గొంది. ఈ క్రమంలోనే మీడియా ఇంటరాక్షన్‌లో మృణాల్ రియాక్షన్ వైరల్ అయ్యింది. ఆ మీడియా ఇంటరాక్ట్‌లో 'చెన్నై వాలా' అంటూ సిద్ధాంత్‌ను అడిగిన ప్రశ్నకు సిద్ధాంత్ కన్ఫ్యూజన్ తో మృణాల్ వైపు తిరుగుతాడు. దాంతో మృణాల్ 'ఆ ప్రశ్న నీకే' అని సిద్ధాంత్ తో అంటుంది. ఆ తర్వాత సిద్ధాంత్ వైపు చూస్తూ మృణాల్ ఒక స్మైల్ ఇస్తూ బ్లష్ అవుతుంది. ఇక ఆ ఒక్క క్లూ చాలు అన్నట్టు ఫ్యాన్స్ మ్యాటర్‌ను అర్థం చేసుకున్నారు. ఆ రియాక్షన్ చూసి చాలా మంది ధనుశ్‌తో డేటింగ్ రూమర్స్ నిజమేనని నమ్ముతున్నారు. ఎందుకంటే హీరో ధనుశ్‌ది చెన్నై కావడంతో ఈ రూమర్స్‌కు మరింత బలం చేకూరింది.

Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar**. RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com